

మోస్రాలో దేవీమాత మండపం వద్ద దుర్గా మాతకు వెండి గొడ్డలి అందజేసిన పోచారం సురేందర్ రెడ్డి



బోధన్‌లోని తట్టికోట్‌లో నవ చండీయాగం



సుద్దపల్లిలో అన్నదానం..



నవీపేటలో జై భవాని దుర్గమాత వద్ద కంకుమార్చన ..

# మండపాల వద్ద హోమాలు.. అన్నదానాలు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్ 19 : జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదోరోజు గురువారం అమ్మవారిని లలితాదేవి, స్కందమాతగా అలంకరించి పూజలు చేశారు. లలితాదేవి జన్మతిథిని పురస్కరించుకొని సామూహిక కుంకుమార్చనలు, ఆకుపూజలు, చండీహోమాలు నిర్వహించి అన్నదానం చేశారు. ధర్పల్లి మండల కేంద్రంలోని గురడికాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద హోమం నిర్వహించారు. నగరంలోని గాజుల్‌పేట్‌లో విజయ్ కిసాన్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో చిలుకలమ్మ, మమ్మదేవి, ముత్యాలమ్మ ఆలయాలకు వెళ్లి చీరలు సమర్పించి, పూజలు చేశారు. డిచ్‌పల్లి మండలం సుద్దపల్లిలో లక్ష పుష్పార్చన వైభవంగా చేశారు. చిన్నారులు, యువత చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఇందల్వాయి మండల కేంద్రంతోపాటు సిర్నాపల్లి, నల్లవెల్లి, తిర్మన్‌పల్లి, ఎల్లారెడ్డిపల్లిలో మండపాల వద్ద యజ్ఞం నిర్వహించారు. మోస్రా మండల కేంద్రంలో చేసిన 51 విగ్రహాల మండపాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి గురువారం దర్శించుకున్నారు. రూ. 25 వేలు విలువ చేసే వెండి గొడ్డలిని అమ్మవారికి బహూకరించారు.

బోధన్ పట్టణంలోని తట్టికోట్ నవ చండీయాగం నిర్వహించారు. పండితుడు ఉదయ్‌శర్మ ఈ చండీయాగం చేయించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆర్మూర్ పట్టణంలోని పెద్దబజార్ గల్లిలో ఉన్న ముదిరాజ్ సంఘ భవనంలో పెద్దమ్మ తల్లి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో, రాజారాంనగర్ కాలనీలోని దుర్గామాత మండపంలో మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. నవీపేట మండల కేంద్రంలో జై భవాని దుర్గమాత మండపం వద్ద మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. దుర్గమాత మాలదారులు పూజలు చేశారు. జై భవాని ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మూడేండ్లుగా దుర్గామాత మండపం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా ముప్కాల్ మండల కేంద్రంలోని సుభాష్ కాలనీలో మహా అన్నదాన సత్రం నిర్వహించారు. దుర్గాదేవికి పూజలు నిర్వహించారు. జేపీ కాలనీ దుర్గమాత మండపం వద్ద దుర్గామాతకు బోనాలతో నైవేద్యం సమర్పించి పూజలు నిర్వహించారు.



ఆర్మూర్ పెద్దబజార్‌లోని ముదిరాజ్ సంఘంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు



ముప్కాల్‌లో బోనాలతో దుర్గామాత మండపానికి వెళ్తున్న జేపీ కాలనీ భక్తులు



జిల్లా కేంద్రంలో చండీ హోమం నిర్వహిస్తున్న భవాని దీక్షాదారులు

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist.Nizamabad** agreed to accord Loan to **Borrower: Gaddam Damodhar** S/o Gaddam Gangaram, Age 54 yrs, Occ:Business, R/o H.No.1-104/1, Oddera Colony, Kisan Nagar, Balkonda, Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot No.254 (Towards Southern side) being part of the land comprised in Sy No.205/అ, 205/అ1, 105/ఇ, 205/ఆ, 202/ఇ, 104/ఆ, 204/ఈ, 204/ఇ1, 204/ఆ2/1, 204/అ, 201/P1/1, 201, 200/ఈ, 200/ఇ, 200/ఆ1, 200/అ, 203/ఇ,అ1, 203, 202/అ3, 202/అ2,అ, 201/P2, 203/ఆ, 200/ఇ1, 202/అ3,అ2, 202/అ, 201/P2, 104/ఇ & 205/ఆ1 as per T.L.P No. 02/2020/NUDA and C.S.No. 94/2020/H, Ref.No.Lr.No. 379/NUDA/2019 (Approved by the Director Town and Country Planning Government of Telangana) of Mullangi (I) Village Shivar admeasuring 138.88 Sq.Yds or 116.11 Sq.Mtrs situated at Mullangi (I) Village, Mandal Dichpally, District: Nizamabad within the limits of Gram Panchayat Mullangi (I) Regn.Sub Dist. Nizamabad Rural and Regn.Dist Nizamabad (Subject matter to the Regd.Sale Deed Doct No.5490/2022 Dtd.27.06.2022 SRO Nizamabad rural) **Bounded as below (As per Regd.Document) North :** Part of plot No.254 **South :** Plot No.253 **East:** Plot No.241, **West:** 40'-0" wide road

**Sd/- R.JAGADISHWER RAO**, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

నిజామాబాద్ నగరంలో గురువారం అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పర్యటించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పలు దుర్గామాత మండపాలకు వెళ్లి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. నగరంలోని ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని, పాడిపంటలు బాగా పండాలని కోరుకున్నారు. – ఖలీల్‌వాడి అక్టోబర్ 19



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఖలీల్‌వాడీ, అక్టోబర్ 19: జిల్లాలోని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సూచించారు. గురువారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 'ఏ' గ్రేడ్ ధాన్యాం రూ.2,203 , 'బీ' గ్రేడ్‌కు రూ.2,183 ధర నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు.

## జీపీ సిబ్బందికి దుస్తుల పంపిణీ



సిబ్బందికి దసరా బట్టలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ అశోక్

కమ్మర్‌పల్లి, అక్టోబర్ 19: మండలంలోని బషీరాబాద్ గ్రామ పంచాయతీ సిబ్బందికి గురువారం దసరా పండుగకు దస్తులను జీపీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. వీటిని సర్పంచ్ సక్కారం అశోక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ విక్రమ్, జీపీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

sf | సుందరం హోమ్
సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: నం. 21, పట్టుల్లోస్ రోడ్, చెన్నై - 600002. ఫోన్: 044-2852 1181.
కార్పొరేట్ కార్యాలయం: "సుందరం టవర్స్", 46, వైట్స్ రోడ్, చెన్నై - 600014.
ఫోన్: 044-2851 5267, ఫ్యాక్స్: 044- 2858 2235,
ఈ -మెయిల్: corporateaffairs@sundaramhome.in
వెబ్ సైట్: www.sundaramhome.in, CIN: U65922TN1999PLC042759
**సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** తెలంగాణ రాష్ట్రంలోని దాని నిజామాబాద్ శాఖ వద్ద ఇంటి నం. 5-5-76, రెండవ అంతస్తు, పద్మావతి కాంప్లెక్స్, ఖలీల్‌వాడి, నిజామాబాద్ - 503001 లో **23 జనవరి 2024**న మా కార్యకలాపాలను ఆపివేయాలని నిర్ణయించాము. ఈ శాఖ యొక్క వినియోగదారులు/డిపాజిటర్లకు **సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ఇంటి నం. 1-12-148/ఎ, మొదటి అంతస్తు, శ్రీనగర్ కాలని, వినాయక్ నగర్, నిజామాబాద్-503001లో **24 జనవరి 2024** నుండి మా నూతన కార్యాలయం ద్వారా సేవలు అందుబాటులోకి వస్తాయి.
సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరవున
ఆర్. వెంకట సుబ్రమణియన్,
కంపెనీ సెక్రటరీ
ప్రదేశం: చెన్నై
తేది: 20-10-2023

## విస్తృతంగా వాహనాల తనిఖీ

కోటగిరి/ జక్రాన్‌పల్లి/ ధర్పల్లి/ అక్టోబర్ 19 : ఎన్నికల నేపథ్యంలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీ చేపడుతున్నారు. పొతంగల్ సమీపంలోని మహారాష్ట్ర సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును బోధన్ ఏసీపీ కిరణ్‌కుమార్ సిబ్బందితో కలిసి బుధవారం రాత్రి పరిశీలించారు. మహారాష్ట్ర నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎస్సై సందీప్‌కు సూచించారు. జక్రాన్‌పల్లి జాతీయ రహదారిపై పోలీసులు, ఫ్లయింగ్ స్క్వాడ్, ఎంపీడీవో మల్లేశ్, సిబ్బంది గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. ధర్పల్లి మండలకేంద్రంలోని మద్దుల్ చౌరస్తా వద్ద ఎస్సై వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. రూ. 50 వేల కన్నా ఎక్కువ డబ్బులు తరలిస్తే, సంబంధిత రసీదులు వెంట ఉంచుకోవాలని ఎస్సై సూచించారు.



ధర్పల్లిలో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు